# 30 ఓ దేవా, నిన్ను స్తుతించుచున్నాము

రా – మిశ్రమ తా – ఆది

మా యేసు క్రీస్తు నీవే – మహిమగల రాజవు = నీవు నీవే తండ్రికి – నిత్యకుమారుడవు – ఓ క్రీస్తూ॥

1* భూనరులన్ రక్షింపఁ – బూనుకొనినప్పుడు = దీన కన్యాగర్భముౝ – దిరస్కరింపలేదుగా – ఓ క్రీస్తూ॥

2* విజయము మరణపు – వేదనపై నొందఁగా = విశ్వాసులందరికిన్ – విప్పితివి మోక్షమున్ – ఓ క్రీస్తూ॥

3. నీవు తండ్రిదైనట్టి – నిత్య మహిమయందు = దేవుని కుడివైపుఁ – దిరముగాఁ గూర్చున్నావు – ఓ క్రీస్తూ॥

4. నీవు న్యాయాధిపతివై – నిశ్చయముగా వచ్చెదవు = కావున నీ సాయంబు – కానిమ్ము నీ దాసులకు – ఓ క్రీస్తూ॥

5* దివ్యమౌ రక్తంబు చిం – దించి నీవు రక్షించిన = సేవకులకై మేము – చేయు మనవి నాలించు – ఓ క్రీస్తూ॥

6* నీ వారి నెల్లప్పుడును – నిత్య మహిమయందు = నీ పరిశుద్ధులతోను – నీ వెంచుకొను మయ్య – ఓ క్రీస్తూ॥

7* నీదు జనముౝ రక్షించి – నీ దాయము దీవించుము = నాథా వారలను నేలి – లేవనెత్తు – మెప్పుడును – ఓ క్రీస్తూ॥

8. దిన దినమును నిన్ను – మహిమ పర్చుచున్నాము = ఘనముగా నీ నామముౝ – గొప్పచేయుచున్నాము – ఓక్రీస్తూ॥

9* నేఁడు పాపము చేయకుండ – నెనరుతో మముఁ గావుమయ్యా = పాడెడి నీ దాసులకుఁ బరమ దయ నిమ్మయ్య – ఓ క్రీస్తూ॥

10. ప్రభువా కరుణించుము – ప్రభువా కరుణించుము = ప్రార్థించు నీ దాసులపై – వ్రాలనిమ్ము దీవెనలౝ – ఓ క్రీస్తూ॥

---

*ఈ గుర్తుగల చరణములను దీనస్వరముతో పాడదగును.



11. నిన్ను నమ్మి యున్నాము – నీ కృప మా పైఁ జూపుము – మేము మోసపోకుండ – నీవే కాపాడు మయ్యా – ఓ క్రీస్తూ॥

– నమూయేలు పాక్యనాథము

# 31 ఓ దేవా, నిన్ను స్తుతించుచున్నాము

రా – శంకరాభరణము తా – ఆది

1. I. ఓ ప్రభుండా నిన్ నుతించు – చున్నాము వినయముతోడ –
II. మా ప్రభుండ వంచు నిన్ను – మానక మేమొప్పుకొందు ॥మో॥

2. I. నిత్యుఁడవౌ తండ్రి లోకము – నిన్నారాధించుచు నుండు –
II. సత్యదూతల్ మోక్షమందు – సర్వ ప్రధానుల్ సుభక్తిన్ –
I. నిత్య మేక కంఠముతోడ – నిన్ గొనియాడుచున్నారు ॥ఓ॥

3. III. పరిశుద్ధ, పరిశుద్ధ – పరిశుద్ధ, సేనల దేవా –
ధరపరలోకంబులు నీ – వర మహిమతో నొప్పునటంచు ॥నో॥

4. I. కెరూబుల్ సెరూపుల్ – నిన్నుఁ గీర్తించుచున్నారహహో –
II. సారెకుౝ నిన్నపొస్తలుల – సంఘము స్తోత్రించుచుండుౝ –
I. కూరిమిౝ బ్రవక్తల సంఘము – కొనియాడుచు నిన్ నుతియించు ॥నో॥

5. IV. మా మహా జనకా – నిను – మాన్యుఁడౌ పుత్రున్ – బహు – ప్రేమగల మా పరిశుద్ధాత్మను – బ్రీతితో సంఘము భువి నొప్పుకొనున్ ॥ఓ॥

6. V. నీవే క్రీస్తు రాజవు – నిత్య కుమారుఁడవు – నీ విలలో మానవులను – గావఁగఁ బూనినయపుడు – పావన కన్యా – గర్భంబున బుట్టుట – బహుదీనంబనక – చావు శ్రమ నోడించి – సజ్జనులకు దివిఁ దెరచితివే॥ఓ॥

---

చాయలోని భాగము లీవిధముగా పాడఁదగును:–

I. పా, రిగాపా । దా సానీదా । పా దపమగరిస । రిసని దసా,, ।

II. పా, రిగసా। మా, గపాదా । రీ, సనీదా । పా మగారీ।

III. సపపరిరీ,, । గపమగగా,, । గపమగమగరిస । రిగరిససా,, । మొ,,

IV. పా,రిగాగగ । గా,,,,, రిగ। పా,ససాసా । పా,,,,, దప । సా,ససససస । మొ॥

V. పా,,మగరిగ । దా,,మగరిగ । సా,,మగరిగ । పాపససా, । మొ॥